పేదల ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష

కడప అర్బన్ : పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గొప్ప భరోసా లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అక్కాయపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు పురం చర్చి వెనుక వైపు వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అక్కాయపల్లి, మరియా పురం ప్రాంతానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 11 వ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గొప్ప భరోసా లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్, డాక్టర్ అధ్యక్షులు శివ నాయక్ వైద్యులు పాల్గొన్నారు.

రాజంపేటలో రాజకీయ వేడి

రాజంపేటలో రాజకీయ వేడెక్కింది. ప్రతిపక్ష టిడిపి పార్లమెంటు అధ్యక్షులుగా ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజును నియమించడం చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్, అసెంబ్లీ టికెట్లు ఎవరిని వరిస్తాయోనన్న చర్చకు దారితీసింది. ఎవరూ ఊహించని విధంగా అనూహ్యంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా రాజు విద్యాసంస్థల అధినేత జగన్మోహన్ రాజును పార్టీ అధిష్టానం నియమించడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. జగన్మోహన్ రాజును పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడం వెనక తెలుగుదేశం పార్టీ వ్యూహం ఏంటనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

జిల్లా అధ్యక్షులుగా 'చమర్తి' నియామకం అయోమయంలో 'బత్యాల'

అసెంబ్లీ పైనే 'చమర్తి' గురి

రాజంపేట అసెంబ్లీ నుండే పోటీ చేయాలన్న తలంపుతో జగన్మోహన్‌రాజు ఉన్నారు. 2019 ఎన్నికల్లో కూడా టికెట్ ఆశించారు. అప్పట్లో టిక్కెట్ దక్కుకపోవడంతో ఆయన కొంత నిరాశ చెందినా పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో టికెట్ వస్తుందన్న విశ్వాసంతో పార్టీలో చురుగ్గా ఉంటూ వస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయన రాజంపేట అసెంబ్లీ టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నాయకులను, కార్యకర్తలను కలుస్తూ వస్తున్నారు. ఇక్కడి నుంచి ప్రస్తుత అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా ఉన్న బత్యాల చెంగల్రాయుడు కాపు సామాజిక వర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇతనితో పాటు జగన్మోహన్ రాజు టికెట్ బరిలో ఉన్నారు. వీరిద్దరి మధ్య అసెంబ్లీ టికెట్ పోరు జరుగుతోంది. ఈ తరుణంలో జనసేన-టిడిపి పొత్తులో రాజంపేట జనసేనకేమైనా కేటాయిస్తారా అన్న అభిప్రాయాలు వ్యక్తమతున్నాయి. ఇలా రకరకాల చర్చలు జరుగుతున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయాలన్న దృష్టితో జగన్మోహన్ రాజును పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడం ఊహకందని పరిణామంగా మారింది. ప్రస్తుతం రాజంపేట అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్‌లపై చర్చలు వేడెక్కాయి. పార్లమెంట్ అభ్యర్థిగా ఇప్పటికే గంటా నరహరిని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే. కొంతకాలంగా ఆయన పార్లమెంట్ నుంచి పోటీ చేస్తారా లేక అసెంబ్లీపైనే ఆయన కూడా దృష్టి పెట్టారా అన్న చర్చలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో పార్లమెంట్ అధ్యక్షులుగా జగన్మోహన్‌రాజును నియమించడం ఆసక్తికరంగా మారింది. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ఇప్పటి వరకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి కొనసాగుతూ వచ్చారు. ఆయన్ను ఏడాది కిందట కడప పార్లమెంట్ అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా శ్రీనివాసరెడ్డి సతీమణి మాధవిని కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా నియమించడంతో ఆమె కడప అసెంబ్లీ అభ్యర్థిగా ఖరారు అవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఈ తరుణంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డిని కొనసాగించడం రాబోయే ఎన్నికల దృష్ట్యా ఆయనకు ఇబ్బందిగా ఉంటుందన్న కారణంగా ఆయన స్థానంలో కొత్త అధ్యక్షుడిని నియమించాల్సి వచ్చిందని చెప్పుకోవచ్చు. పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన నరహరినే అధ్యక్షులుగా నియమించేందుకు అవకాశం ఉంది. రాజంపేట పార్లమెంట్ స్థానం మొదటి నుంచి కాపు సామాజిక వర్గానికి పట్టు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అధ్యక్షునిగా నియమించ వచ్చు. ఇలాంటి పరిస్థితులన్నింటినీ కాకుండా జగన్మోహన్ రాజును పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడం పట్ల టిడిపి వ్యూహం ఏంటనేది చర్చనీయాంశంగా మారింది. ఈ తాజా పరిణామాలు చూస్తుంటే రాజంపేట అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్ వ్యవహారంపై రకం రకాల చర్చలకు తావునిస్తున్నాయి.

అధిష్టానం నిర్ణయం మేరకే : 'చమర్తి'

టిడిపి అసెంబ్లీ టికెట్ రేసులో ఉన్న జగన్మోహన్‌రాజును పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడంపై ఆయనను పలకరించగా అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటానని పేర్కొన్నారు. అధిష్టానం తనను పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించిందని ,అందుకు తగ్గట్టుగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి బాధ్యతలు నెరవేరుస్తారని తెలిపారు. పార్టీ నాయకులందరితో సమన్వయంతో ఉంటూ పార్టీ అభివృద్ధికి చేస్తానన్నారు.

శ్రీకృష్ణదేవరాయల పాలన ఆదర్శనీయం

- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

శ్రీకృష్ణదేవరాయలు పాలన స్ఫూర్తిదాకం, ఆదర్శనీయమని, పాలకులు ఆయన అడుగుజాడల్లో నడవాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, మేయర్ కె.సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కష్ణ సర్కిల్ వద్దనున్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద 494 వర్ధంతిని వైసిపి ఈ జోన్ అధ్యక్షులు తోట కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ దక్షిణ భారతదేశంలో ఆయనకు నివాళులు అర్పిస్తున్నారని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీకృష్ణదేవరాయలు ఆయన పరిపాలనలో దక్షిణ భారతదేశంలో అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ దక్షిణ భారతదేశంలో ఆయన కట్టించిన కుంటలు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. చెరువులు కూడా అన్ని రాష్ట్రాలలో కూడా ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. ప్రస్తుతం రైతులకు వ్యవసాయానికి నీళ్లు అందుతున్నాయి అంటే ఆరోజు శ్రీకృష్ణదేవరాయలు వారు నిర్మించిన తవ్వించిన చెరువులు ఆధారంగానే అని చెప్పవచ్చునన్నారు. మొదట 494 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, కార్పొరేటర్ షేక్. మొహమ్మద్ షఫీ, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, నారాయణ, మురళి, పోరం కొండయ్య, రామకష్ణ, శివ కేశవ, నాయకురాలు పత్తి రాజేశ్వరి పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** రాళ్లసీమలో వ్యవసాయాన్ని, సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహనీయుడు శ్రీకృష్ణదేవరాయలు అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రచయితల సంఘం జిల్లా కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.. సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక అగస్తేశ్వరాలయ సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర భోషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్, వారధి మధు, గండికోట బాబ, ఎర్రగుంట్ల శ్రీనివాసులరెడ్డి, ప్రముఖ భాగవతార్ యడవల్లి రమణయ్య పాల్గొన్నారు. **వేంపల్లె :** స్థానిక బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీ గౌరిదేవి ఆలయంలో బలిజ సంఘం అధ్యక్షులు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు కొత్తూరు రెడ్డయ్య, ఉపాధ్యక్షులు ఎడాల రాము, ఎద్దుల రామచంద్ర, ప్రధాన కార్యదర్శి నామా శేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ, శైలజ, సరోజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ఇ-ఆఫీస్ విధానం అమలు కావాలి : జెసి

మాట్లాడుతున్న జెసి గణేష్‌కుమార్

ప్రజాశక్తి - కడప

జిల్లా స్థాయి నుంచి గ్రామ సచివాలయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని జెసి, ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.గణేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ అమలు, నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ఇ-ఆఫీస్ సిస్టమ్ ఆచరణలో ఉండగా అన్ని శాఖల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇక మీదట అన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ప్రక్రియ అమలు చేయాలని పేర్కొన్నారు. ఇంకనూ ఆచరణలో లేని శాఖలు అందుకు సంబంధించిన కనీస మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చుకోవాలన్నారు. అన్ని శాఖలు జిల్లా స్థాయి నుండి గ్రామ సచివాలయ స్థాయి వరకు ఇ-ఆఫీస్ విధానాన్ని పక్కాగా ఆచరణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఆన్‌లైన్ జూదాన్ని అరికట్టండి

ప్రజాశక్తి-కడప సిటీ

ఎస్‌పికి వినతి పత్రం అందజేస్తున్న నాగార్జునరెడ్డి

ఆన్ లైన్ జూదాన్ని అరికట్టడంపై సీరియస్‌గా దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ సలహాదారు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్‌నుకలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర . ప్రభుత్వ సలహాదారు సెల్ ఫోన్ ద్వారా యువత ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ బానిసలై లక్షలాది రూపాయలను పోగొట్టుకొని అప్పులు పాలవుతున్నారని చెప్పారు.ఎవరికి చెప్పలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే వందల మంది చనిపోయారని తెలిపారు. ఈ ఆన్‌లైన్ జూదాన్ని అరికట్టకపోతే చాలామంది యువత చనిపోయే ప్రమాదం ఉందన్నారు .దీనిని అరికట్టాలంటే కేంద్ర నిఘా సంస్థల సహకారంతో కఠినమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు .టీవీలలో ఆన్‌లైన్ గేమ్ ప్రకటనలు ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌పి తీసుకెళ్ళామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, డిజిపి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

సూపర్ మార్కెట్‌లను విస్తరించాలి

ప్రజాశక్తి - కడప సిటీ : సూపర్ మార్కెట్ లను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన డిఆర్‌డిఎ పీడితో కలిసి ఏరియా కో-ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని డ్వాక్రా సంఘాలకు ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. ముఖ్యంగా డాక్టర్ రుణమాఫీ సున్నా వడ్డీతోపాటు అనేక పథకాలను అమలు చేశారని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు డ్వాక్రా సంఘాలకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గుర్తుచేయాలని ఆదేశించారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలన్నారు.

ఘనంగా ట్రామా దినోత్సవం

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె : స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రపంచ ట్రామా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ మీరా ప్రసాద్, విద్యాసాగర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి, వాహనానికి వాహనానికి దాదాపు 30 అడుగుల దూరంలో ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మనిషి జీవితంలో ప్రాణం అనేది అత్యంత విలువైందని ప్రజలందరూ తప్ప గుర్తించాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఖరీదైన స్పోర్ట్స్ బైకులతో మితిమీరిన వేగంతో వెళ్లి ప్రమాదాలను కోరి తెచ్చుకుంటున్నారని, ఇటువంటి విషయాల్లో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు.

టిడిపిలోకి 80 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవి రెడ్డి అన్నారు. మంగళవారం 1వ డివిజన్‌లోని పాత కడపలో దాదాపు 80 కుటుంబాలు మాధవి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం బాబు కోసం మేము సైతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కనపడలేదని, ఎక్కడ చూసినా దోచుకోవడానికి సరిపోతుందని తెలిపారు. అభివృద్ధిని పక్కన పడేశారని పేర్కొన్నారు. కనీస వసతులైన రోడ్లు కూడా ఇక్కడ లేవన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతోమందికి పెన్షన్ వచ్చేదని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలామందికి పెన్షన్ రాలేదన్నారు. మన కాలనీ అభివృద్ధి చెందాలన్నా అర్హులందరికీ పెన్షన్ రావాలన్న చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, రైస్ మిల్ వెంకటసుబ్బయ్య, డివిజన్ ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు, రవి, నరసింహ, మీసాల గంగిరెడ్డి, పోతల ప్రసాద్ రెడ్డి, శశి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'బాబు' సిఎం కావడం ఖాయం

ప్రజాశక్తి- కడప అర్బన్ : చంద్రబాబు నాయుడు మరోసారి సిఎం కావడం ఖాయమని టిడిపి సీనియర్ నాయకులు అమీర్ బాబు, లక్ష్మి రెడ్డి అన్నారు. మంగళవారం బాబుతో నేను సైతం కార్యక్రమాన్ని నగరంలోని బిల్టప్ దగ్గర నుంచి లోహియా నగర్ వరకు ప్రజలకి చంద్రబాబు అక్రమ అరెస్ట్ పైనా మరియు భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి, తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, లింగాల శివ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, కొండయపల్లి నాగేంద్ర నాయుడు, 6వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, జిల్లా, నగర నాయకులు డివిజన్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న లక్ష్మిరెడ్డి, అమీర్‌బాబు

ప్రతి పేదవాడికీ విద్యనందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-కాశినాయన

గ్రామాల్లో ప్రతి పేదవాడికీ విద్యను అందించి వారి జీవనోపాధికి తోడ్పాటనందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి అన్నారు మంగళవారం ఆయన మండల పరిధిలోని వరి కుంట్ల సమీపాన ఉన్న గోవిందరెడ్డి యానాది కాలనీ ఆకుల నారాయణపల్లె యానాది కాలనీలో పాఠశాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ పాఠశాలలున్నా అవి మూతబడిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రస్తుతం ప్రతి పిల్లవాడు బడికి వెళ్లి చదువుకోవాలని ప్రభుత్వం ఒక కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న సందర్భంగా ఈ రెండు గ్రామాల యానాది కాలనీలో మళ్లీ బడి ప్రారంభించామని చెప్పారు. ఎమ్మెల్యే సుధా మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో కూడా బడి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నిర్మల పాల్గొన్నారు.

'చమర్తి'ని సన్మానించిన మాసాపేట శివ

ప్రజాశక్తి - కడప అర్బన్

చమర్తిని సన్మానిస్తున్న మాసాపేట శివ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెనాయుడు ఆదేశాల మేరకు నూతనంగా అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియామకమైన జగన్మోహన్ రాజును, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డితో కలిసి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడూ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటున్న వారిని పార్టీ అధిష్టానం ఉన్నతమైన పదవులు ఇవ్వడం హర్షనీయమన్నారు. సామాన్య ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మన ధైర్యం ఉంటుందని తెలిపారు. జిల్లాలో శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన అన్నమయ్య జిల్లాలో జగన్మోహన్ రాజు అధ్యక్షతన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులను యువతను చైతన్యపరచి 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఖాయమని, రాష్ట్ర ప్రజలకు మరి ముఖ్యంగా జిల్లా నేతలకు మంచి రోజులు రానున్నాయని తెలిపారు.

డిసిసి అధ్యక్షులుగా 'గుండ్లకుంట' ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కడప

ప్రమాణ స్వీకారం చేస్తున్న గుండ్లకుంట శ్రీరాములు

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా గుండ్లకుంట శ్రీరాములు ప్రమాణ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి అధ్యక్షతన మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి మీడియా చైర్మన్ ఎన్. తులసి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ భక్తుల త్యాగధనులు పార్టీ అన్నారు. జిల్లాలో అందరిని సమన్వయం చేసుకొని అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. డాక్టర్ తులసిరెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించి అటు కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన చారిత్రక ఆవశ్యకత ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన బిజెపి చేతిలో కీలుబొమ్మలుగా మారాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చార్లెస్, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, వేలూరు శ్రీనివాస్ రెడ్డి, పూల నజీర్, బొజ్జ తిరుమలేష్, వెంకటరమణారెడ్డి, ప్రసాద్ గౌడ్, సుబ్బరాయుడు, అన్వర్, సుబ్రహ్మణ్య శర్మ, మల్లెం విజయభాస్కర్, జోడు నాగరాజు, పుల్లయ్య, కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆరిపుల్ల, జిల్లాని భాష, లావణ్య, మల్లికా బేగం, గౌరీ, అమర్, ఉత్తన్న, వినయ్, పాలగిరి శివ, బాబు పాల్గొన్నారు.

డ్రాగా ముగిసిన కర్నూలు, అనంతపురం మ్యాచ్

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్ 23 మెన్ మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో మూడు రోజులుగా అనంతపురం, కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగ ముగిసింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్ లో అనంతపురం జట్టు 284 పరుగులు చేసింది. 7 వికెట్ల నష్టానికి 424 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 106.3 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 438 పరుగుల వద్ద డిక్లేర్ ప్రకటించింది. అనంతపురం జట్టులోని ఎస్ఎండి కామిల్ 3, లోహిత్ సాయి కిషోర్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు ఆట ముగిసిన సమయానికి రెండవ ఇన్నింగ్స్ లో 83.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 426 పరుగులు చేసింది. ఆ జట్టులోని కె. ఎస్. రోహిత్ రోషన్ 108 పరుగులు (సెంచరీ) చేశాడు. మరో బ్యాట్స్‌మెన్ టి. మహేంద్ర రెడ్డి 131 పరుగులు (సెంచరీ) చేశాడు. యోగానంద్ 81 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని ఇస్మాయిల్ రెండు వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ డ్రాగ ముగిసింది. ఈ మ్యాచ్ లో కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో ఆధిక్యత సాధించింది.

అల్పాహారం అందజేస్తున్న డాక్టర్ గునిశెట్టి శ్రీనివాసులు

సేవ సంతృప్తిని ఇస్తుంది

ప్రజాశక్తి- కడప అర్బన్

అభాగ్యులకు చేసే సేవ ఎనలేని సంతృప్తిని ఇస్తుందని లయన్స్ క్లబ్ క్యాంపు చైర్మన్ డాక్టర్ గునిశెట్టి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో లయన్ గునిశెట్టి శ్రీనివాసులు ఆర్థిక సౌజన్యంతో 300 మంది పేదలకు ఉచిత అల్పాహారం పాత బస్టాండ్, పాతరిమ్స్ లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం, జడ్‌పి ఆవరణంలో ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో అనాథ, వృద్ధులకు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ లయన్ చిన్నపరెడ్డి అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు పోతుల వెంకట్రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గౌరీశంకర్, పెస్టిసైడ్స్ రంగనాయకులు, నిరంజన్ రెడ్డి, నటరాజ, సంజీవరెడ్డి, లయన్ మిత్రులు పాల్గొన్నారు.

ఖాళీలన్నింటిని భర్తీ చేయాలి : 'రూట'

కడప అర్బన్ : త్వరలో నిర్వహించనున్న డిఎస్‌సిలో ఉర్దూ మీడియం ఎస్‌జిటి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ (రూట ఏ పి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ డిమాండ్ చేశారు. మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. 5 సంవత్సరాలుగా సరిపడ ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం విద్యార్థులు ఎంతో నష్ట పోయారని పేర్కొన్నారు. రాబోయే డీఎస్సీ లో మెరిట్ ఆధారంగా ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వేల సంఖ్యలో అభ్యర్థులు ఉర్దూ మీడియం డిఇడి / బిఇడి పూర్తి చేసి డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ల ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్ సాహెబ్, రాష్ట్ర నాయకులు సత్తార్ ఫైజి, సయ్యద్ సీరాజుద్దీన్, ముహమ్మద్ అయ్యుబ్, జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ ఇర్షాద్ పాల్గొన్నారు.

జబర్దస్త్ ఈవెంట్లను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చెన్నూరు : శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో ఈనెలలో నిర్వహించే జబర్దస్త్ ఈవెంట్లను జయప్రదం చేయాలని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయాలని వారు కోరారు. యువతకు ఉత్తేజం, వినోదం అందించాలని ఉద్దేశంతో ఈనెల21 రాత్రి స్థానిక భారతి స్కూల్ సమీపంలో వీరలక్ష్మి గారి బృందం చే కూచిపూడి నాట్యం, జబర్దస్త్ శ్రీదేవి డ్రామా కంపెనీ, నెల్లూరు కవిత టీం ఇండియన్ ఐడియల్ సింగర్‌చే ఈవెంట్ నిర్వహిస్తారన్నారు.

పుల్లయ్యను పరామర్శించిన సాయినాథ్ శర్మ

ప్రజాశక్తి-పెండ్లిమర్రి : మండలంలోని నంది మండలం గ్రామానికి చెందిన బిసి నాయకుడు పుల్లయ్య డెంగ్యీ జ్వరంతో బాధపడుతూ కడప ఆసుపత్రిలో చికిత్స పొంది తమ గృహానికి వచ్చారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ మంగళవారం మధ్యాహ్నం నంది మండలంలోని పుల్లయ్య గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నాగలక్ష్మి

డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పోరుమామిళ్ల టౌన్

పోరుమామిళ్ల పరిసర ప్రాంతాలలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం వల్ల సీజన్ వ్యాధులు అనేకం ప్రబలుతున్నాయని, ముఖ్యంగా డెంగీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ అనేక వ్యాధులతో దాదాపుగా 250 నుండి 300 పైగా రోగులు రోజూ పోరుమామిళ్ల సామాజిక ఆసుపత్రికి వస్తూ ఉంటారని చెప్పారు. 30 శాతం మంది జ్వరాలతో వస్తుంటారని నిర్ధారించారు. 60- 70 సంవత్సరాల వయసు గల రోగులు దాదాపుగా హైపర్ టెన్షన్, డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లు ఆమె వివరించారు. ప్రస్తుతం పోరుమామిళ్ల సామాజిక ఆసుపత్రిలో డాక్టర్ వెంకట నాగేంద్ర డిడిఒ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో 8 మంది వైద్యులు సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఇఎన్‌టి, ప్రిడియాటిక్, గైనిక్, జనరల్ డాక్టర్, ఆర్థోపెడిక్, డెంటల్ వంటి విభాగాలు స్పెషలిస్టులు ఉన్నట్లు తెలిపారు. ఎక్సరే సదుపాయం అందుబాటులో లేకపోవడం కొంత అసౌకర్యాన్ని గురవుతున్నట్లు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్సీ డిసి గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన, నూతన ఆసుపత్రి భవనాలలో అనేక రకాల ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. సిబ్బంది కొరత కొంత ఉన్నట్లు తెలిపారు. ఒక సివిల్ సర్జన్ నియామకం, ఇతర సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తారని అని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు అందిస్తూ గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అవసరాన్ని గురించి తెలియజేస్తున్నట్లు డాక్టర్ నాగలక్ష్మి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రజకులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కడప

బి.కోడూరు మండలం విజయనగరం గ్రామంలోని రజకుల స్థలం కబ్జా చేయడమే కాకుండా వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని, వారికి న్యాయం చేయాలని జిల్లా రజక సంఘం అధ్యక్షులు చేలు రవి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన విలేకర్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాలోనే ఇలా జరుగుతుంటే ప్రభుత్వ అధికారులు పరిష్కారం చేయకుండా జిల్లాకు చెడ్డ పేరు తీసుకు రావడం పై రజకులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా బి. కోడూరు మండలం రజకులకు న్యాయం చేసి, వారిపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించని అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

శ్మశాన వాటికకు స్థలం పరిశీలన

ప్రజాశక్తి- వల్లూరు

బాలుగారిపల్లి గ్రామస్తుల అర్జీల మేరకు తహశీల్దార్ శంకర్రావు మండల రెవెన్యూ అధికారులను బాలు గారి పల్లి గ్రా మానికి పంపించి శ్మశాన వాటికకు స్థలం పరిశీలించారు. మంగ ళవారం బాలు గారి పల్లిలో ఆర్ఐ ప్రశాంత్ , సర్వేయర్ శ్మశాన వాటికకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో తుమ్మ చెట్లు ఉండడంతో వాటిని తొలగించాలని అని గ్రామ ప్రజలకు తెలిపారు. తొలగించిన ఎడల సర్వే నిర్వహించి శ్మశాన వాటికను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు కే. సురేష్ కుమార్ రెడ్డి, జి. యోగానంద రెడ్డి, ఐ. తిమ్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి ,రామాంజనేయరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన ఇంజినీర్లను తయారు చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులను విలువలతో కూడిన ఇంజినీర్లుగా తయారు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని సిబిఐటి కళాశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక సిబిఐటి కళాశాలలో మంగళవారం ఇంజినీరింగ్, డిప్లొమా, ఎంబిఎ మొదటి సంవత్సరం విద్యార్థులతో పరిచయ్ 2కె 23ని నిర్వహించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్‌ను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి, ఇంటర్ నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రతి విభాగానికి భవిష్యత్‌లో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఫ్రెషర్స్ డే అంటే స్నేహానికి గుర్తు అని, మంచి స్నేహితుడు జీవితంలో ఒక్కడు ఉంటే చాలన్నారు. సీనియర్ విద్యార్థుల ద్వారా ఎన్నో మంచి విషయాలు నేర్చుకోవలసి ఉందన్నారు. గురువు తర్వాత సీనియర్స్‌ను కూడా అదే స్థాయిలో భావించాలన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మాట్లాడుతున్న సిబిఐటి కరెస్పాండెంట్ జయచంద్రారెడ్డి

విభిన్నప్రతిభావంతుల కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి - కొండాపురం

జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి గోరిశెట్టి బాబు మానసిక విభిన్న ప్రతిభావంతుల కేంద్రంలో అన్నదానం చేశారు. అనం తరం పాస్టర్లచే ప్రార్థనలు చేశారు.

అన్నదానం చేస్తున్న గోరిశెట్టి బాబు

దళితులపై పెరిగిన దాడులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఎస్‌సిలపై దాడులు పెరిగాయిని టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు, ఆరోగ్యం పట్ల వైసిపి నాయకులు అవహేళనగా మాట్లాడుతున్నారన్నారు. తాను చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అనంతపురం నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలు వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట సైకిల్ యాత్ర చేపట్టానన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పాలకొవ్వ రమేష్‌రెడ్డి, ఎస్‌సి సెల్ నాయకులు నెల్సన్‌కుమార్, జయచంద్ర, న్యాయవాది సూర్య పెద్దిరాజు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు సంఘీభావం

ఎర్రగుంట్ల : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు అనంతపురం నుండి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం కలమల్ల మీదుగా పొట్లదుర్తి గ్రామానికి చేరుకుంది. కలమల్ల గ్రామంలోని టిడిపి నాయకులు ఎమ్మెస్ రాజుకు ఘన స్వాగతం పలికారు. సంఘీభావంగా టిడిపి నాయకులు పొట్లదుర్తి వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. రాజుకు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, సీఎం సురేష్ నాయుడు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కలమల్ల, పొట్లదుర్తి, ప్రొద్దుటూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో దళితులకు పలు పదవులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళితులకు పెద్దపీట వేశారని, ఎన్నో పదవులు ఇచ్చారని మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ మనోహర్‌రెడ్డి నివాసం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ సోమవారం దళిత నాయకుడు రాజు వైసిపి ప్రభుత్వం దళితులకు అన్యాయం చేశారని, ఇలా ఎన్నో మాటలతో విమర్శించారని తెలిపారు. సింగనమల నియోజకవర్గంలో చంద్రబాబు సమావేశం పెడితే అక్కడికి నిన్ను రానివ్వలేదని, అది నువ్వు మరిచావా అని వారన్నారు. దళితులకు అన్యాయం చేసింది చంద్రబాబు అని తెలిపారు. మరోసారి పులివెందులకు వచ్చినప్పుడు ఏదైనా మాట్లాడే సందర్భంగా ఆచీతూచీ మాట్లాడాలని సూచించారు. పులివెందులలో టిడిపి జెండా ఎగరవేస్తామని పగటి కలలు కంటున్నారని అన్నారు. ఈసారి పులివెందులలో రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ వైసిపికి వస్తుందన్నారు. కుప్పంలో కూడా తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో డేనియల్ బాబు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అన్ననే కాలయముడాయే..

చెల్లి మెడలో వెండి గొలుసు లాగడంతో మృతి చెందిన వైనం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కుమారి (ఫైల్ ఫొటో)

పులివెందులలో ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్‌లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బాసంతు పాస్‌వాన్, కిరణ్‌దేవీలకు ఇద్దరు కొడుకులు. ఒక కుమార్తె. తల్లిదండ్రులు యథావిధిగా మంగళవారం పనిచేసేందుకు వెళ్లి తిరిగి వచ్చి రూమ్‌లోకి వెళ్లాగానే కుమార్తె మిలన్ కుమారి(14) కింద పడి పోయి ఉంది. వెంటనే తల్లిదండ్రులు పులివెందుల ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరీక్షించి కుమారి మృతి చెందినట్లు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. బీహార్ రాష్ట్రం, సహస్ర జిల్లా, సుగ్రావాన్ గ్రామానికి చెందిన వీరు గత సంవత్సరం ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్‌లో కూలి పని చేసేందుకు ఇక్కడికి ఇచారు. ఇక్కడ సమీపంలోనే ఉన్న రూంలోనే నివాసం ఉంటున్నారు. సోమవారం రాత్రి ఆమె తండ్రి పనిచేసేందుకు వెళ్లగా, ఉదయం ఆమె తల్లి కూడా వెళ్లింది. తిరిగి వచ్చే లోపల ఈ సంఘటన జరిగింది. మృతురాలి అన్న రాజు పాస్వాన్ తన చెల్లి మెడలో ఉన్న వెండి గొలుసు లాగేందుకు ప్రయత్నం చేయడంతో అది మెడకు చుట్టుకుని మతి చెంది ఉంటుందని పోలీసులు అంటున్నారు. విఆర్ఒ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆధునిక వైద్యానికి కేరాఫ్ 'రమేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్'

'ఆరోగ్యశ్రీ' ద్వారా ఎందరో పేదలకు వైద్య సేవలు : ప్రముఖ సీనియర్ వైద్యులు వి.రామేశ్వరుడు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలనే సత్సంకల్పంతో డాక్టర్ రమేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించామని ప్రముఖ సీనియర్ వైద్యులు వి.రామేశ్వరుడు పేర్కొన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప వంటి పట్టణాలకు రోగులు వెళ్లాల్సిన అవసరం లేకుండా జమ్మలమడుగు పట్టణంలోనే మెరుగైన వైద్య సేవలు అత్యాధునిక పరికరాలతో అందిస్తున్నామన్నారు. జమ్మలమడుగు పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వసతులతో అనుభవంగల స్పెషలిస్ట్ వైద్యులచే తమ వైద్యశాలను నడుపుతున్నామన్నారు. రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ పథకం సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేద, మధ్య తరగతి గర్భిణులు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు తమ రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉండడంతో మరీ ముఖ్యంగా కూలీలు, కాన్పులకు వచ్చే వారు దాదాపు వేలాది రూపాయల ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవం తనకు ఉండడంతో రోగులను పరీక్షించి తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నామన్నారు. కడప జిల్లాలోనే ప్రథమంగా తమ హాస్పిటల్‌లో రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో 3డి/4డి స్కానింగ్ టెక్నాలజీ పరికరం ద్వారా గర్భిణులకు స్కానింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సదుపాయం ద్వారా గర్భంలోని బిడ్డ ముఖం, కాళ్లు, చేతులు తదితర అవయవాలు చాలా క్షుణ్ణంగా పరిశీలించవచ్చునని పేర్కొన్నారు. తమ హాస్పిటల్‌లో డాక్టర్ కిరణ్‌కుమార్ జనరల్ అండ్ లెప్రోస్కోపీ సర్జన్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. డయాబెటాలజిస్ట్‌లో కూడా ఆయనకు నైపుణ్యం ఉందన్నారు. డాక్టర్ స్వప్న గర్భిణులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. గర్భసంచిలో ఉన్న లోపాలను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. అలాగే సంతానంలేని వారికి ఐవిఐ, ఐవిఆర్ ద్వారా ప్రత్యేక చికిత్స చేస్తామన్నారు. డాక్టర్ శిల్ప కంటి వైద్య నిపుణులుగా ఉన్నారన్నారు. కంటిలోని శుక్లాల పోకో మిషన్ ద్వారా కోత లేకుండా లెన్స్ అమర్చుతారని తెలిపారు. అత్యాధునికమైన కంప్యూటరైజ్ మిషన్ ద్వారా కంటిలోని లోపాలను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. డాక్టర్ హరికృష్ణ రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో సిటీ స్కానింగ్ సేవలు అందిస్తున్నామన్నారు. 300 ఎంఎ డిజిటల్ ఎక్స్ రే మిషన్ ద్వారా చిన్నచిన్న విరిగిన ఎముకలను గుర్తించి రిపోర్టులు ఇస్తున్నామన్నారు. ప్రత్యేకంగా 10 పడకల ఐసీయూ, వెంటిలేటర్ల సౌకర్యం 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రమాదాలు, విష ద్రవాలు తాగినప్పుడు, విష పురుగు కాటు వంటి అత్యవసర కేసులు అన్ని వేళలా చూస్తామని డాక్టర్ వి.రామేశ్వరుడు వివరించారు.

డాక్టర్ వి.రామేశ్వరుడు

హాస్పిటల్‌లో పనిచేస్తున్న వైద్య నిపుణులు

నాణ్యత నవ్వులపాలు.. ప్రజా ధనం రోడ్డు పాలు

- అధికారుల పనితీరుపై ప్రజల ఆగ్రహం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

జాతీయ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపాలు బయట పడ్డాయి. నాణ్యతకు తిలోదకాలిచ్చి.. నాశిరకంగా జాతీయ రహదారి పనులు చేశారని కళ్లకు కట్టినట్లు గుంతలు దర్శనమిస్తున్నాయి. కాంట్రాక్టర్లు మాత్రం రోడ్డు నిర్మాణ పనులు బాగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎర్రగుంట్ల మున్సిపాలిటీలోని ఐసిఎల్ కర్మాగారం నుంచి కడప రోడ్డులోని జువారి రైల్వే ట్రాక్ వరకు సుమారు రూ.33 కోట్లతో జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రోడ్డు పనులు పూర్తయి నెలలు మాత్రమే గడిచింది. అప్పుడే రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేనందునే గుంతలు పడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్లు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డులో సుమారు 6 అడుగుల లోతు గుంత ఏర్పడింది. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా స్థానికులు ఎర్రటి వస్త్రాన్ని ఒక కర్రకు గుంత వద్ద ప్రమాద సూచికగా ఏర్పాటు చేశారు. గుంతల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో స్పందించిన అధికారులు రోడ్డుపై ఏర్పడిన గుంతకు మంగళవారం మరమ్మత్తులు చేపట్టారు. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే దెబ్బతిన్న రోడ్డుకు సుమారు రెండు నెలల క్రితం సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ రోడ్డుపై గోతులు పడడం ప్యాచ్ వర్కు చేయడం సర్వసాధారణం అయిపోయింది. ఏళ్లకాలం ఉండాల్సిన జాతీయ రహదారి నెలల కాలంలోనే మరమ్మత్తులకు గురవుతుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలపై, జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

రోడ్డుపై పడిన రంధ్రం, రంధ్రాన్ని పూడుస్తున్న సిబ్బంది

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి

జీతాల బిల్లులను వెంటనే ఆమోదించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

టీచర్ల జీతాల బిల్లులను వెంటనే ఆమోదించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి కోరారు. స్థానిక ఉపఖజానాధికారి కార్యాలయంలో మంగళవారం ఎస్‌టిఒతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలిక, ప్రొద్దుటూరు, రాజుపాలెం, చాపాడు, దువ్వూరు మండలాల పరిధిలోని టీచర్ల జీతాల బిల్లులను డ్రాయింగ్ అధికారులు సమర్పించిన వెంటనే జాప్యం చేయకుండా ఆమోదించాలన్నారు. తాత్కాలిక ఉద్యోగోన్నతుల కింద ఉన్నత పాఠశాలలో పనిచేసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు రూ.2,500 అలవెన్స్‌ల బిల్లులను మంజూరు చేయాలన్నారు. ఇటీవల బదిలీ పొందిన ఉపాధ్యాయురాలి వేతన బిల్లును అమోదించాలని, టీచర్లకు సంబంధించిన మెడికల్ బిల్లులను జాప్యం లేకుండా ఆమోదించాలన్నారు. పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, కుల్లాయిరెడ్డి జిల్లా కార్యదర్శి మునివర్ధన్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లు అప్సర్‌పాషా, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వాసవీ మాతను దర్శించుకున్న ఎంపిపి

- ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు

ప్రజాశక్తి - వేంపల్లె

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీకన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వాసవీ మాతను ఎంపిపి లక్ష్మి గాయత్రి దర్శించుకున్నారు. అన్నపూర్ణ దేవి ఆలకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి అమ్మవారికి పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర ఆధ్వర్యంలో ఎంపిపిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పురపాలక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పుర చైర్మన్ వల్లపు వరప్రసాద్, వైస్ చైర్మన్లు వైఎస్ మనోహర్‌రెడ్డి, హఫీజ్ కోరారు. పురపాలక సభ భవనంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిలింగ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ది బెస్ట్ పులివెందుల మున్సిపాలిటీగా తీర్చిదిద్ది దిశలో ముందుకు సాగాలని కోరారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులో నిత్యం పర్యటిస్తూ, అక్కడ నెలకొన్న సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే కౌన్సిలింగ్ దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే వాటిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. పురపాలికకు మరిన్ని అవార్డులు వచ్చే దిశగా మనం పని చేయాలని కోరారు. అనంతరం అభివృద్ధి పనులకు సంబంధించి గెజిట్‌లో పొందుపరిచిన వాటికి కౌన్సిలింగ్ ఆమోదం తెలిపింది. సమావేశంలో కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, ఖాదర్, విజయ్ కుమార్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి మహేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

హాజరైన కౌన్సిలర్లు, (ఇన్‌సెట్) మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్

దోమల నివారణకు ముందస్తు చర్యలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి హుసేనమ్మ సూచించారు. దొరసానిపల్లెలో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా డెంగీ, మలేరియా జ్వరాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు హెచ్ఇఒ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ బి.ఎ.వరప్రసాద్, సిహెచ్ఒ దివ్యజ్యోతి, ఆరోగ్య కార్యకర్త సుప్రజ, ఆశా కార్యకర్తలు లక్ష్మిదేవి, సుజాత, పుష్ప పాల్గొన్నారు.

జ్వరాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి హుసేనమ్మ

'సీమ' ప్రజలను మోసం చేస్తున్న పలువురు నేతలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కొంతమంది ఆంధ్ర ప్రాంతానికి అనుకూలంగా మాట్లాడుతూ, పదేపదే పోలవరం పట్టిసీమ నీళ్ల రాయలసీమకు వస్తాయని, పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. అమరావతి రాజధాని వల్ల రాయలసీమకు లాభం అంటూ రాయలసీమ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పోలవరం పట్టిసీమ వల్ల అంతిమంగా నష్టపోబోయేది రాయలసీమనే అని దీని ద్వారా స్పష్టంగా తెలుస్తోందన్నారు.

దేశం పట్ల గౌరవం ఉండాలి

ప్రజాశక్తి - వేంపల్లె

భారత దేశం, మన మట్టి పట్ల ప్రతి ఒక్కరూ గౌరవాన్ని కలిగి ఉండాలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో నా మట్టి-నా దేశం (మేరా మట్టి-మేరా- దేశ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్-6 యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మట్టిని సేకరించి దాంతో తయారుచేసిన అమృత కలశంలో నింపి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అనూషరాజ్, రామసుబ్బయ్య, కో- ఆర్డినేటర్ మధుసూదన్, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రయోగాశాలకు ఎరువుల నమూనాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎరువుల నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలకు కోసం ప్రయోగశాలకు పంపనున్నట్లు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలి పారు. ఆ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో నమూనాలు, పురుగు మందులు, విత్తనాల నమూనాలు సేకరించి పరిశీలన కోసం ప్రయోగశాలకు పంపనున్నట్లు చెప్పారు. డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు అమ్మాలని సూచించారు. అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లు ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డ్, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసు కోవాలన్నారు. అనుమతి ఉన్న ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాల న్నారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆశ్రమ నిర్వాహకుడు పెద్దన్న స్వామి మృతి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని నిడివెల్ల కాశి నాయన ఆశ్రమ నిర్వాహకుడు పెద్దన్న స్వామి(75) మంగళవారం మృతి చెందారు. ఇక్కడ 23 ఏళ్ల క్రితం పెద్దన్న స్వామి కాశి నాయన ఆశ్రమం ఏర్పాటు చేశారు. అప్పటినుంచి ఇక్కడ ప్రతి ఏటా కాశి నాయన ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు. కాశి విశ్వేశ్వర ఆలయం, నవగ్రహాల మండపం ఉన్నాయి. కాశి నాయన పెద్దన్న స్వామి మృతి పట్ల పలువురు భక్తులు సంతాపం ప్రకటించారు.

అందుబాటులో వైద్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రజలందరికీ అందుబాటులో వైద్యం ఉండాలనే లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. తుమ్మలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ప్రజలకు చేస్తున్న వైద్య సేవల పని తీరును పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, తుమ్మలపల్లి ఎంపీటీసీ అమ రావతి, సర్పంచ్ పుష్పావతి, వలసపల్లి సర్పంచ్ గంగమ్మ, తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రంతుల్లయ్య, వైద్యులు జ్యోత్స్న, నాగార్జున, పద్మావతి, స్పెషలిస్ట్ డాక్టర్లు శాంతి, గోపికృష్ణ, శరత్, అధికారులు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

చర్చిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎంపిపి

చాపాడు : వైసిపి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టిందని ఎంపిపి టి.లక్ష్మయ్య తెలిపారు. అన్నవరం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారి సురేష్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీధర్‌నాయుడు, తహశీల్దార్ యామిని, వైద్యులు రాజేష్‌కుమార్, కావ్య మాధురి, గృహసారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వైద్య సిబ్బంది రాఘవయ్య, భాస్కర్, నారాయణరెడ్డి, రమేష్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA
O.S.No. 312/2020

BETWEEN:
G.V.Subba Reddy, S/o Subba Reddy, Aged 70 years, Hindu, Retired Employee, resident of D.No.1/797-4, Dwaraka Nagar, Kadapa City and District. **...Plaintiff**

AND

G.V.Ramana Reddy, S/o G.Sidda Reddy, age about 50 years, Hindu, Business, resident of Flat No.302, G.V.R.Towers, Kadapa City & District. **...Defendant**

NOTICE

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా వాది, ప్రతివాదిపై దాఖలు చేసిన వాజ్యం 08/11/2023వ తేదీన ప్రతివాది హాజరు అగుటకు గాను వాయిదా వున్నది. కావున ప్రతివాది 08/11/2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెనని, లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//
C.VIJAYA PRASAD, Advocate, Kadapa.
Cell: 9866878945.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA
I.A.No. 87/2020
O.S.No. 312/2020

BETWEEN:
G.V.Subba Reddy, S/o Subba Reddy, Aged 70 years, Hindu, Retired Employee, resident of D.No.1/797-4, Dwaraka Nagar, Kadapa City and District. **...Petitioner/Plaintiff**

AND

G.V.Ramana Reddy, S/o G.Sidda Reddy, age about 50 years, Hindu, Business, resident of Flat No.302, G.V.R.Towers, Kadapa City & District. **...Respondent/Defendant**

NOTICE

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా పై కేసులో పిటీషనర్, రెస్పాండెంట్ అయిన మీ పై దాఖలు చేసిన వాజ్యం 08/11/2023వ తేదీన మీరు హాజరు అగుటకు గాను వాయిదా వున్నది. కావున మీరు 08/11/2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెనని లేని యెడల మీకు పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
C.VIJAYA PRASAD, Advocate, Kadapa.
Cell: 9866878945.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: KADAPA.
S.O.P. No.11/2023

1. Putha Yella Reddy S/o P. Narasimha Reddy, aged 54 Years.
2. Putha Sarala Devi W/o P. Yella Reddy, aged 55 Years.
3. Putha Pavansimha Reddy S/o P. Yella Reddy, aged 24 Years.

All are residents of New Yellareddipalle (V), Peddacheppali, Kamalapuram(M), Y.S.R Kadapa Dist. **...Petitioners**

Vs

Nil. **...Respondent**

In the above S.O.P.No. the petitioner No.1 to 3 have filed petition to declare as legal heirs of the estate of deceased Putha Maruthi Mohan R eddy, who is son of petitioner No. 1 & 2 and brother of No.3 and to receive the petition schedule amount, lying in the ICICI Bank, Branch APDCL, Tourism house, Old Bus-stand Road, Kadapa. Who ever have any objections to issue succession certificate in favour of above petitioners, shall appear before this court on 16.11.2023 at 10:30 AM to file objection if any, otherwise the matter will be decided in exparte.

K. RAMUDU, B.A, B.L
P. PRAVEEN KUMAR, B.com, LLB (Hon's)
Advocates, KADAPA.

IN THE COURT OF THE IVth ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA
I.A.No.45 /2023
Original Suit No.11 2/2023

1.Smt. Bakka Prabhavathi,Wife of Late Bakka Pedda Anjeneyulu, aged about 57 Years, Hindu, House wife, resident of D.No.16/652, DC Road, Masapet, Kadapa District.
2. Smt. Bakka Nagaveni wife of Raju, aged about 52 Years, Hindu, House wife, resident of D.No. 16/ 652, D.C Road, Masapet, Kadapa District.
3. Smt. Bakka Nagarathana wife of Thimothi, aged about 50 Years, Hindu House wife, resident of D.No.16/652 DC Road, Masapet, Kadapa District.
4. Smt. Bakka Nagamani wife of M jadson, aged about 42 Years, residen Housewife, resident of D.No.16/652, DC Road, Masapet, Kadapa District.
5. Smt. Bakka Achamma wife of Late Bakka Chinna Anjaneyulu 64 Years, Hindu, Housewife, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
6. Smt. Lakshmi, wife of M.Penchala Narasim hulu, aged about 51 Years, Hindu, Housewife, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
7. Smt Padmavathi, wife of M.Penchaiah D/O Bakka Chinna Anjaneyulu aged about 46 Years, Hindu, Housewife, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
8. Gandi Anjaneyulu, son of Bakka Chinna Anjaneyulu, aged about 44 Years, Hindu, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
9. Bakka Maruthi, Son of Bakka Chinna Anjaneyulu, aged about 40 Years, Hindu, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
10. N.Rajeswari wife of N.Ramesh, D/O Bakka Chinna Anjaneyulu aged about 38 Years, Hindu, House wife resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
11. Bakka Pavan Kumar son of Bakka Chinna Anjaneyulu aged about 35 Years, Hindu, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.
12. Bakka Anjani Kumar, Son of Bakka Chinna Anjaneyulu, aged about 30 Years, Hindu, resident of D.No.16/653 DC Road, Masapet, Kadapa District.

...Petitioners/Plaintiffs

Vs

4. Bakka Maruthi Son of Late Chinna Hanumanthu, aged about not known D.No.16/ 1148, Municipal House, Opposite Side of Ramu lamma House,
5. Bakka Ramulamma, W/O Devashayam, Aged about not known Hindu, House wife, resident of D.No.109-A21 Masapeta Line, kadapa City and District.
6. Bakka Rama Subbamma, W/O G.Venkataiah Aged about not known, Hindu, Housewife, resident of Darga Mitta Near Bollineni Hospital, Nellore City and District.

...Respondents/Defendants

నోటీసు

వాదులుగా వున్న వారు 1 నుండి 12 వరకు ప్రతివాదులుగ వున్న నెం.4 నుండి 6 వరకు వున్న మీ పైన తెలిపిన కోర్టు నందు పర్మినెంట్ ఇంజంక్షన్ కొరకు దావా దాఖలు చేసి వున్నారు. మీకు 20.10.2023వ తేది నాడు ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టు నందు వాయిదా వున్నది. మీరు కాని, మీ తరపున వకీలు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడును అని తెలుపడమైనది.

D.ARUNA KUMARI, MBA.,LLB.,
N.CHANDRA SEKHAR, MBA.,LLB.,
Advocates for Petitioners/Plaintiffs, Kadapa.
Cell: 9848384574.